తెలంగాణా పోరాటం - 'ధనిక రైతాంగ' వాదం

కె. బాలగోపాల్

తెలంగాణా రైతాంగపోరాటం ఎందుకు విరమించబడింది అన్నప్రశ్నకు ఇంత వరకు సంతృప్తికరమయిన సమాధానంలేదు. నాయకత్వం విద్రోహంచేసింది సరే, కాని నాయకత్వం ఎందుకు విద్రోహంచేసింది? యూనియన్ సేనల ఆధునిక ఆయుధాలను చూసిభయపడిందా? స్టాలిన్ తప్పుదారిపట్టించాడా లేక నెహ్రూ సమ్మోహనాస్త్రం ప్రయోగించాడా? బెంగుళూరు దళిత ఉద్యమమేధావి రాజశేఖరశెట్టి అన్నట్టు హైందవ వర్ణధర్మం దానికి కారణమందామా లేక - అదేసరళిలో - భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక స్వతంత్రమయిన లక్ష్యం, వ్యూహం, ఏర్పడకపోవడానికి కారణం, భాష్యానికేతప్ప స్వంతఆలోచనకు తావివ్వని వేదాంత తాత్విక సంప్రదాయమందామా?

ఇట్లాంటి ప్రశ్నలెన్నయినా వేసుకోవచ్చుగాని సమాధానంచెప్పే సమగ్రమయిన ప్రయత్నంమాత్రం ఇంతవరకు జరగలేదు. అయితే ఈ మధ్యకాలంలో ఒక పాశ్చాత్య రచయిత అటువంటి ప్రయత్నంచేసాడు. (Barry pavier, The Telangana Movement, 1944-51). వివరమయిన పరిశీలనమీద, ఒక నిర్దిష్టమయిన సిద్ధాంతం మీద, ఆధారపడిచేసిన అతని వ్యాఖ్యానం విశ్వవిద్యాలయ మేధావులలోను, ఇతర అకడెమిక్ సర్కిల్స్‌లోను పరపతి గడించుకుంటోంది. ఆ వ్యాఖ్యానం ఇంతవరకు తెలుగు పాఠకులదృష్టికి రాకుండవచ్చునుగాని, అంతమాత్రంచేత దాన్ని పరిశీలించడం

స్థితిలో తర్జన భర్జనలు జరుపుతున్నప్పుడో తలెత్తడం ఆతర్వాత బుట్టలోకి వెళ్ళడం ఇదీస్థితి,

ఆ కుటుంబాల్లో పాతవిలువలు కొత్తరూపంలో విజృంభించాయి. ఆ స్త్రీలే కొత్త రూపంలో విజృంభించిన పాతవిలువలకి కొవలాకాయక తప్పడంలేదు. (ఒకటి అరా మినహాయింపులు) దీని పరిశీలకులు చెప్పేజవాబు "ఏ ఆధారంతో చూసినప్పటికీ ఉద్యమంలో కులం ఏదైనా పాత్ర నిర్వహించిందనడానికి రికార్డయినసాక్ష్యం ఏదీ కల్పించడంలేదు. అంతేకాదు అందుకు భిన్నంగా ఉద్యమప్రభావంలో పాతసాంఘిక సంబంధాలు కులం విషయంలోనేకాదు స్త్రీల విషయంలోకూడ విచ్ఛిన్నమైపోయిన నిదర్శనాలే కనిపిస్తున్నాయి. 1950 లో ఉద్యమం వెనుకపట్టు పట్టేవరకు పాత సాంఘిక సంబంధాలు తలఎత్తి మళ్ళీ పైకివచ్చాయి. వీటికి మితా రాజకీయాల కొత్త ధోరణులు మరింత దోహదంచేసాయి.

(Telangana movement 1944-51 by Barry pavier - page 184)

(సమాచార సేకరణలో సహకరించిన మిత్రులు - తెలంగాణ పోరాట పాటల గురించి పరిశోధనచేస్తున్న జయధీర్ తిరుమలరావు.

సాహసానికి చైతన్యానికిదోహదం - స్త్రీశక్తి సంఘటన. హైదరాబాద్)

అనవసరంకాదు. దానికి మూడుకారణాలున్నాయి. మనలో ఇంగ్లీష్ పుస్తకాలు, పత్రికలు, చదివేఅలవాటు ఉన్నవాళ్లు తెలిసోతెలియకో తమ ఆలోచనల్ని పాశ్చాత్యదేశాల నుండి అరువుతెచ్చుకుంటారు. సామ్రాజ్యవాద సాంస్కృతిక ఆధిపత్యానికి ఇదొక సాధనం. భారతీయ భాషలుమాత్రమే తెలిసినవాళ్ళనుగూడ ఈ దిగుమతి అయిన భావాలు (మళ్ళీ తెలిసీతెలియకా) అనువాదరూపంలోను భాష్యరూపంలోను ప్రభావితం చేస్తాయి. ఇది ఒక కారణం.

రెండవ కారణం, ఈ వ్యాఖ్యానం తెలంగాణా రైతాంగ పోరాటానికి పరిమితమయినదికాదు. చైనాతో మొదలుపెట్టి వియత్నాం, లావోస్, కంపూచియా, అంగోలా, జింబాబ్వే, ఇంకా ఎన్నో ప్రాంతాలలో దీర్ఘకాలిక రైతాంగ పోరాటాల రూపంలో వచ్చిన విప్లవాలకు గూడ వర్తిస్తుంది. ఆ విప్లవాలన్నీ గూడ తరువాతి కాలంలో రకరకాల ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాయన్న విషయాన్ని ఆసరాచేసుకుని, వాటి వ్యూహమూ అవగాహనా అనివార్యంగా వైఫల్యానికి దారితీస్తాయని వక్రీకరిస్తుంది. అందుకోసమే ఆవ్యాఖ్యానాన్ని ఎదుర్కోవలసివుంది. దానికి ఒక పేరుపెట్టాలి కాబట్టి 'ధనిక రైతాంగ' వాదం అంటాను. దానిబలమయిన సైద్ధాంతిక రూపం ట్రాట్స్కీయిజం. అయితే ట్రాట్స్కీయిస్టులు కానివాళ్లు చాలామంది ఆవాదాన్ని బలపరచడానికి సిద్ధంగావున్నారు. ఇది మూడవ కారణం.

ఈ 'ధనిక రైతాంగ' వాదం స్వరూపాన్ని తెలుసుకునే ముందు అసలు తెలంగాణా పోరాటం ఎందుకు వచ్చిందో గుర్తుకుతెచ్చుకుందాం. మన దేశంలో చరిత్ర గమనం మొదటి నుండీ గూడ అసమానంగానే వుంటూవచ్చింది. ఇవ్వాళ మదరాస్ నగరంలో ఎన్నూర్ థర్మల్ స్టేషన్‌కు ఒక కిలోమీటర్ దక్షిణాన, ఉడతల్నీ, ఎలుకల్నీపట్టుకు జీవించే యానాదుల నివాసాలు కనిపిస్తాయి. ఇంత విపరీతం గతంలోలేకున్నా, అసమాన అభివృద్ధీ, ప్రాంతీయ ప్రత్యేకతా, ఫ్యూడల్ దశలోనూ, అంతకుపూర్వమూ గూడ వుండేవి. అందుకే మనదేశ చరిత్రను దేశవ్యాప్తంగా వర్తించే 'దశలుగా విభజించే ఏ ప్రయత్నమయినా పొత్సాహికం కాకమానదు. అందుకే, యూరప్ ఫ్యూడలిజాన్ని ఒక్క వాక్యంలో కాకున్నా పదివాక్యాలలో నిర్వచించవచ్చునుగాని, మనదేశ ఫ్యూడలిజాన్ని ఒక్కొక్క ప్రాంతాన్నీ తీసుకొని వివరించగలమే గాని నిర్వచించలేం. ఒక్క వర్ణవ్యవస్థ మాత్రమే భారతదేశ ఫ్యూడలిజంలో సార్వత్రికమయిన అంశం.

అయితే ఫ్యూడలిజం బహుశా అన్నిప్రాంతాల కంటే హైదరాబాద్‌లో ఆసఫ్ జాహీల పాలనక్రింద అత్యంత విపరీత రూపాన్ని తీసుకుందనవచ్చునేమో. ఈ

ఫ్యూడలిజం తాలూకు ప్రముఖలక్షణం వెట్టిచాకిరీ. తెలంగాణాలో వెట్టి కేవలం భూస్వాములకు అదనపు ఉత్పత్తిని చేజిక్కించుకోవడానికి ఉపయోగపడ్డ ఆర్థిక దోపిడీ రూపం మాత్రమేకాదు, ఒకసార్వత్రిక సామాజిక పీడనారూపం, అంతకుమించి ఒక సాంస్కృతిక వాతావరణం. యూరప్ భూస్వాములు రైతులకు కౌలుకీయగా మిగిలిన భూమిమీద ఆ రైతులచేతనే వెట్టిచాకిరీ చేయించుకుని పంటపండించుకునే వారు. దీనిని Corvee అంటారు తెలంగాణ భూస్వాములు ఈ రకమయిన ఉత్పత్తి దాయకమయిన శ్రమ (productive labour) మాత్రమే కాక, అన్ని రకాల శ్రమలోనూ వెట్టి డిమాండ్ చేసేవారు చేసేవెట్టి ఆయాకులాల కులవృత్తులకు పరిమితమయినదీ కాదు. ఉదాహరణకు చాకలివాళ్ళు ఇంటిచాకిరీ చేయడం వాడుకలో వుండేది. దొర ఇంట్లో ఏవయినా వేడుకలయితే తమ ఇంట్లోనే అయినట్టు అందరూ చాకిరీ చెయ్యాలి. ఎవరి ఇంట్లో ఏశుభకార్యం జరిగినా అది దొర చలవయినట్టు అతనికి కానుకలివ్వాలి. ఎవరికి ఏతగువులొచ్చినా దొరే 'పంచాయితీ' జరిపించాలి. అందుకు ఇరుపక్షాలూ దొరకు దండుగలు ఇచ్చుకోవాలి. ఈ వెట్టిచాకిరీకి దండుగలకూ తోడుపోయింది భూమి సమస్య. ఇందులో గూడ మూడు అంశాలున్నాయి. ఒకటి భూమి పంపిణీలో విపరీతమయిన అసమానత, రెండు కౌలుదార్లకు భద్రత లేకపోవడం, మూడు రైతుల భూములను భూస్వాములు రకరకాల పద్ధతులలో ఆక్రమించుకోవడం.

ఇటువంటి సామాజిక పీడనకు వ్యతిరేకంగా వచ్చింది తెలంగాణా రైతాంగం తిరుగుబాటు. ఈ పీడనకు భూస్వాములుతప్ప తక్కినవారెవ్వరూ (ధనికరైతులతో సహా) మినహాయింపు కాదుగనక ఆ తిరుగుబాటులో గూడ ధనికరైతులనుండి వ్యవసాయ కూలీలదాకా అందరూ తరతమభేదాలతో పాల్గొన్నారు వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా మొదలయిన తిరుగుబాటు అభివృద్ధిచెందిన క్రమంలో ఏవిధంగా తనపరిధిని విస్తృత పరచుకుందో తరువాత చూద్దాంగాని, ఇక్కడఆగి ఒకసారి పేవియర్ 'ధనికరైతాంగ వాదం ఉద్యమానికిగల కారణాలను ఏవిధంగా అర్థంచేసుకుందో చూద్దాం.

వెట్టిచాకిరీవంటి ఫ్యూడల్ పీడనారూపాలను పేవియర్ కాదనడుగాని, రైతాంగ ఉద్యమాలకు ఫ్యూడల్‌పీడన కారణంకాగలదని అతని ట్రాట్స్కీయిజం ఒప్పుకోదు. ట్రాట్స్కీయిజం ప్రకారం, రైతాంగఉద్యమాలు రావాలంటే ముందుగా వ్యవసాయం వాణిజ్యపంటల ఉత్పత్తిని చేపట్టాలి, వ్యవసాయంలోకి పెట్టుబడి ప్రవేశించాలి, రైతాంగంలో విభజనఏర్పడాలి, ఒక ధనిక రైతాంగం పుట్టుకురావాలి. ఆ ధనికరైతాంగం తన పురోగమనానికి ఫ్యూడలిజం ఒక అవరోధమని గుర్తించి తిరగబడాలి. అప్పుడే రైతాంగఉద్యమాలు వస్తాయి. ఈ 'ధనిక రైతాంగ'వాదాన్ని సమర్థించడం

కోసం పేవియర్ సేకరించిన సమాచారం చాలా ఆసక్తికరమయినది కాబట్టి దాన్ని ఒక సారి పరిశీలిద్దాం.

ముందుగా వాణిజ్యపంటల ఉత్పత్తి రావాలని చెప్పుకున్నాం. తెలంగాణాలో ఆ రకంగా వచ్చినపంటలు వేరుశెనగ, ఆముదం. ఆముదం తెలంగాణాలో గత శతాబ్దం నుండి వుంది. 1925 తరువాత ఆముదంపంట అపారంగా పెరగడం, వేరుశెనగ విస్తరించడం, ఈ రెండుపంటల ఉత్పత్తిలో చాలాభాగం ఎగుమతికావడం (వేరుశెనగలో 98 శాతం, ఆముదంలో 71 శాతం), ఈ కారణాలవల్ల తెలంగాణాలోనికి పెట్టుబడి ప్రవేశించి తెలంగాణ ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్‌లో భాగమయింది ('ధనిక రైతాంగ'వాదం ప్రకారం). 1925లో వేరుశెనగ క్రిందవున్నది 3000 ఎకరాలుకాగా అది 1937 నాటికి 6 లక్షల ఎకరాలకు ఎదిగింది. ఈ కారణంగా దేశ్‌ముఖ్‌లూ ఇతర భూస్వాములూ లాభదాయకమయిన వాణిజ్యపంటలు పండించడంకోసం భూమిని ఆక్రమించుకోవడం మొదలుపెట్టారు. ప్రభుత్వంఇచ్చే ద్రవ్యసహాయాన్నీ. ఇతర సౌకర్యాలనూ తమ గుత్తలోనికి తీసుకున్నారు. ఈ గుత్తాధిపత్యాన్ని ధనికరైతాంగం విరసించింది, వాణిజ్యపంటలు పండించడానికి భూమి, పెట్టుబడి, తనకూకావాలని కాంక్షించడం మొదలుపెట్టింది. ఈ రకంగా ధనిక రైతాంగానికీ దేశ్‌ముఖ్‌లకూ వైరుధ్యం ఏర్పడింది, తెలంగాణా రైతాంగపోరాటానికి పూర్వరంగం సిద్ధమయింది.

తరువాతి పరిణామాలు ఈ పూర్వరంగాన్ని మరింత బలపరిచాయి. 1929 తరువాత వచ్చిన అంతర్జాతీయ సంక్షోభంలో ప్రపంచమంతటా జరిగినట్టే హైదరాబాద్ సంస్థానంలో గూడ సరుకుల ధరలు పడిపోయాయి. 1929 నుండి 1934 వరకు బియ్యం ధరసూచిక (index) 45 శాతం, గోధుమ 40 శాతం, జొన్నలు 40 శాతం, ఆముదం 50 శాతం, వేరుశెనగ 68 శాతం, పడిపోయాయి. ధనిక రైతులు కానివారు గూడ ఆహారేతర అవసరాలకోసం, పన్నుకట్టడం కోసం, కొంత పంట మార్కెట్‌లో అమ్ముకోవాలి కాబట్టి దీనితో రైతాంగం బాగాదెబ్బతినింది. మళ్ళీ ఆ భూస్వాముల దగ్గరే అప్పులపాలయింది. మొత్తం గ్రామీణ ప్రాంతాలలో రైతులఅప్పు 1930 నుండి 1939 వరకు హైదరాబాద్ రాష్ట్రంలో 63 శాతం పెరిగింది. తెలంగాణలో నయితే 89 శాతం పెరిగింది. దీనిఫలితంగా రైతులు భూమిని కోల్పోవడం, ఆభూమి భూస్వాముల ఆక్రమణలోకి పోవడం, జరిగివుంటుందని పేవియర్ భావిస్తాడు. కాని ఎంత భూమి పరాయీకృతమయిందో అంచనా వేయలేకపోయానంటాడు.

ఆర్థిక సంక్షోభం తగ్గి క్రమంగా 1940 లు సమీపించేసరికి యుద్ధవాతావరణం వల్ల, పిమ్మట యుద్ధంవల్ల, ధరలు పెరిగాయి. యుద్ధకాల ద్రవ్యోల్బణంవల్ల

బియ్యం ధర సూచిక (1939 నుండి 1944 కు) 100 శాతం, గోధుమధర సూచిక 170 శాతం, పెరిగాయి. పేదరైతులు, వ్యవసాయకూలీలు, తమ వాడకం కోసం కొంత ధాన్యం కొనక తప్పదు కాబట్టి ఈ ద్రవ్యోల్బణం వాళ్ళమీద గట్టిగా దెబ్బ తీసింది. మళ్ళీ వాళ్లు అప్పులపాలయ్యారు. 1939 నుండి 1950 వరకు తెలంగాణ రైతాంగం అప్పుభారం 122 శాతం పెరిగిందని పేవియర్ అంచనా. అయితే మళ్ళీ దీనివల్ల ఎంతమేరకు వాళ్ళభూమి పరాయీకృత మయిందన్న దానికి స్పష్టమయిన అంచనా లేదు.

కాకుండా, ధర పెరుగుతున్న సమయంలో ఆహారధాన్యాలను దొంగనిల్వ (hoard) చేయడం ఎక్కువ కావడంతో హైదరాబాద్ ప్రభుత్వం పట్టణప్రాంతాల ఆహార అవసరాలను దృష్టిలోవుంచుకొని గ్రామాలనుండి నిర్బంధంగా లెవీ (levy) సేకరించడం మొదలుపెట్టింది. ఈ లెవీని భూస్వాములు తమ పరపతిని వినియోగించుకొని తప్పించుకోగలిగారుగాని, ధనికరైతులకు అది సాధ్యంకాలేదు.

దీనంతటి ఫలితాన్నీ పేవియర్ ధనికరైతాంగానికీ దేశ్‌ముఖ్‌లకూమధ్య పెరుగుతున్న వైరుధ్యంగా చిత్రిస్తాడు. ఒకవైపు ధనిక రైతాంగపు మిగులుఉత్పత్తిని లెవీ రూపంలో నిజాంప్రభుత్వం తీసుకపోతోంది. వేరొకవైపు ప్రభుత్వంఇచ్చే ద్రవ్య సహాయంగానీ ఇతరగ్రామీణ అభివృద్ధిపథకాలుగానీ దేశ్‌ముఖ్‌ల గుత్త అయ్యాయి. దీనితో ధనికరైతాంగం కన్నెర్రజేసింది, పోరాటానికి సిద్ధమయింది.

అసలు దేశ్‌ముఖ్‌లు ఈ ధనిక రైతాంగాన్ని ఇబ్బందిపెట్టేంతగా వ్యవసాయ అభివృద్ధిమీద గుత్తాధిపత్యాన్ని సంపాదించుకున్నారా, వాళ్ళకసలు వ్యవసాయిక అభివృద్ధిపట్ల అంతటిపట్టింపు ఉండిందా, అని ఎవరికయినా అనుమానం రావచ్చు. దానికి పేవియర్ ఇచ్చేసమాధానం చాలాస్పష్టమయినది : దేశ్‌ముఖ్‌లు ఫ్యూడల్ ప్రభువులు కాదు, పెట్టుబడిదారీ వ్యవసాయదారులు, పైగావాళ్లు వ్యవసాయంలో "ప్రత్యక్షంగా నిమగ్నం" (directly involved) అయ్యారు. విసునూరు రామచంద్రారెడ్డి ఉత్పత్తిలో ఎంతప్రత్యక్షంగా నిమగ్నంఅయ్యాడో జనగామ ప్రజలేచెప్పాలి!

నిజానికి ఆనాటి దేశ్‌ముఖ్‌లు పూర్తిగా ఫ్యూడల్ ప్రభువులు, వాళ్ళకు పెట్టుబడిదారీ కవచం తొడగటం వికృతమయిన చర్య. ఆనాటి ధనిక రైతాంగానికి వున్న 'పెట్టుబడిదారీ' స్వభావం గూడ అంతంత మాత్రమే. ఇంతాచేసి, ఈ పెట్టుబడిదారీ అలంకరణకు మూలమయిన ఆముదం వేరుశెనగల ఉత్పత్తి ఏపాటి పరిమాణంలో వుండేది? 1941 నాటికి హైదరాబాద్ సంస్థానంలోని మొత్తం వ్యవసాయ యోగ్యమయిన భూమిలో వేరుశెనగ క్రిందవున్న భూమి 9 శాతం, ఆముదం క్రింద వున్నది

4 శాతం. ఈ మహాభాగ్యానికే వాణిజ్యపంటల పెట్టుబడిదారీ ఉత్పత్తినీ, అందుండి పుట్టిన వైరుధ్యాలనూ, ఊహించడం, ఆ వైరుధ్యాలను ఉద్యమానికి మూలంగా చిత్రించడం, హాస్యాస్పదం.

శాస్త్రీయంగా వ్యాఖ్యానించుకుంటే పేవియర్ ఇచ్చిన సమాచారం నిరుపయోగమయినది కాదు. మార్కెట్‌లో ఏర్పడ్డ ధరల పెరుగుదల, తగ్గుదల, రైతాంగం మీద ప్రభావాన్ని వేసిందని ఒప్పుకోవడానికి నాటి తెలంగాణలో దేశ్‌ముఖ్‌లూ ధనిక రైతులూ పెట్టుబడిదారీ ఉత్పత్తి కొనసాగించేవారని నమ్మాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం భూమిశిస్తును ధాన్యరూపంలోకాక రొక్కరూపంలో సేకరించడం మొదలుపెట్టిన నాటి నుండీ రైతాంగానికి ఎంతోకొంత మార్కెట్‌తో సంబంధం ఏర్పడింది. ఎందుకంటే పన్ను చెల్లించడానికి అందరూగూడ పంటలో కొంతభాగం అమ్ముకోవాలి కాబట్టి. పైగా, గ్రామీణ స్వయంసంపూర్ణత విచ్ఛిన్నమయ్యేకొద్దీ తమ అవసరాలను గూడ మార్కెట్‌లోనే కొనాలి. 1929 తరువాత వచ్చిన ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా కాబట్టి దానివల్ల రైతులు దెబ్బతినడం, తాము మార్కెట్‌లో అమ్మే సరుకులధరలు పడిపోవడంవల్ల అప్పుపాలుకావడం. భూమిని భూస్వాములకు కోల్పోవడం, జరిగివుండవచ్చును. 1939 తరువాత (రెండవ ప్రపంచ యుద్ధకాలంలో) ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ద్రవ్యోల్బణంవల్ల మళ్ళీ ఇటువంటి పరిణామమే సంభవించి ఉండవచ్చును. సాంప్రదాయికంగా వస్తున్న భూమి పరాయీకరణకు ఇది కొంత దోహదం చేసివుండవచ్చును.

అంతేకాదు, తెలంగాణా పోరాటం మౌలికంగా వెట్టి వంటి ఫ్యూడల్ దోపిడీ రూపాలకు వ్యతిరేకంగా వచ్చిందని చెప్పుకున్నాం. రైతులకు మార్కెట్‌లో కొంత సంబంధం ఏర్పడడంతో వెట్టిచాకిరీపట్ల వ్యతిరేకత గూడ పెరగడం సహజం. దీనికి ఆ రైతు లాభంకోసం ఉత్పత్తిచేసే పెట్టుబడిదారీ వ్యవసాయదారుడు కానక్కరలేదు. శ్రమకు రొక్కపు విలువలేనంతకాలం వెట్టిచాకిరీ చేయడం ఒకెత్తు, రొక్కపు విలువ ఏర్పడ్డ తరువాత, అంటే ఒకగంట శ్రమ ఉత్పత్తిచేసే సరుకుకు ఇన్ని రూపాయల విలువ ఉందనీ, ఒక ఎకరంలో పండే పంటకు ఇన్ని రూపాయల విలువ ఉందనీ, తెలిసిన తరువాత వెట్టిచేయడం వేరొకఎత్తు. సారాంశంలో, పేవియర్ వివరించిన మార్పులు ఫ్యూడల్ పీడనకూ. దానిపట్ల వ్యతిరేకతకూ బహుశా పరిమాణాత్మకంగా దోహదం చేసివుండవచ్చును.

తిరిగి ఉద్యమందగ్గరికి పోదాం. అది ప్రారంభమయింది ఆంధ్రమహాసభ అధ్వర్యంలో, ఆంధ్రమహాసభ మొదట్లో నిజాం ప్రభుత్వంనుండి రాయితీలు సంపాదించడం, సాంస్కృతిక రంగంలో సంస్కరణలు సాధించడం, మొదలయిన కార్య

క్రమాలుగల సంస్థగావుండేది. క్రమంగా కమ్యూనిస్టు ప్రభావంలోకి దానిస్వరూపం మారింది. శ్రామికజనం చెదురుమదురుగా జరిపిన ఫ్యూడల్ వ్యతిరేకచర్యలను వ్యవస్థీకరించ గలిగింది. 1944 తరువాత కమ్యూనిస్టు నాయకత్వంలో ఫ్యూడల్ వ్యతిరేక ప్రణాళికను చేపట్టింది. సాయుధమయినదే పోరాటమన్న తప్పుడునమ్మకం వలన తెలంగాణా రైతాంగఉద్యమం దొడ్డికొమురయ్య మరణంతో 1945లో మొదలయిందని చెప్పుకుంటున్నాంగాని, నిజానికి (పేవియర్ గుర్తించినట్టు) అది 1944లోనే మొదలయింది. సూర్యాపేట, ఖమ్మంలాంటి కొన్ని ప్రాంతాలలోనయితే వెట్టిచాకిరీ వ్యతిరేక ఉద్యమం 1943లోనే మొదలయింది. ఫ్యూడల్ వ్యతిరేకతతోబాటు, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఏజెంటయిన నిజాంప్రభుత్వాన్ని తొలగించి హైదరాబాదును స్వతంత్ర భారతదేశంలో భాగంచేయాలనే 'జాతీయ విమోచన' అంశంగూడ ఆ పోరాటంలోవుంది. అయితే ఈ అంశాన్ని ఈ రూపంలోకాక 'విశాలాంధ్ర' ఏర్పాటు రూపంలో పార్టీగుర్తించినట్టుంది.

అటువంటి పోరాటంలో ఎటువంటి వ్యూహాన్ని అవలంబించాలన్న ప్రశ్నకు సమాధానం 1935 తడువాత ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో జరిగిన రెండు ముఖ్యమయిన పోరాటాలు చూపాయి. ఒకటి సోవియట్ రష్యా మార్గదర్శకత్వాన నడిచిన ఫాసిస్టు వ్యతిరేక పోరాటం. రెండు చైనా విప్లవ పోరాటం. ఈ రెండూ గూడ 'ఐక్యసంఘటన' మీద ఆధారపడ్డాయి. ప్రధాన శత్రువుకు వ్యతిరేకంగా కలిసిరాగల వర్గాలనూ సెక్షన్లనూ కార్మికవర్గ ఆధిపత్యం క్రింద సంఘటిత పరిచేది 'ఐక్యసంఘటన' ఫ్యూడల్ వ్యతిరేక జాతీయవిమోచన పోరాటంలో అట్లా కలిసిరాగల సెక్షన్లలో ధనిక రైతాంగం, చిన్నవ్యాపారస్తులు, పట్టణప్రాంత పెటీబూర్జువావర్గం, జాతీయబూర్జువావర్గం, ముఖ్యమయినవి. ఆనాటి పార్టీ ఈ వర్గాలను కలుపుకొచ్చి కార్మికవర్గ నాయకత్వాన స్పష్టమయిన రాజకీయ ఐక్యసంఘటనను నిర్మించిందనడం అతిశయోక్తి అవుతుందిగాని, ఐక్యసంఘటన రాజకీయాలు మాత్రం సంకల్పితంగానో అసంకల్పితంగానో- ఉద్యమ ఆచరణలో కనిపిస్తాయి.

ఈ 'ఐక్యసంఘటన' రాజకీయాలే ట్రాట్స్కీయిజానికీ ఇతర 'ధనిక రైతాంగ' వాదాలకూ గిట్టవు. స్టాలిన్ వ్యతిరేకత, తరువాతి కాలంలో మావో వ్యతిరేకత, ట్రాట్స్కీయిజానికున్న ముఖ్యలక్షణాలు. అందుకే స్టాలిన్, మావోల నాయకత్వంలో రూపొందిన వర్గ ఐక్యసంఘటనను వ్యతిరేకించడం ట్రాట్స్కీయిస్టుల ప్రధాన వ్యాపకం. ఈ దృక్పథం నుండి పుట్టిందే 'ధనిక రైతాంగ'వాదం ఆ వాదాన్ని ఉపయోగించి తెలంగాణా ఉద్యమ చరిత్రను పేవియర్ రాయడంలో గల ఉద్దేశ్యం, స్టాలిన్

మావోల వారసత్వాన్ని, చైనా విప్లవ అనుభవం వెలుగులో నడుస్తున్న వివిధ మూడవ ప్రపంచ దేశాల ప్రజాస్వామిక విప్లవాల్ని, వ్యతిరేకించడం.

ఆ వాదం ఈ రకంగా నడుస్తుంది: శ్రామికవర్గం శ్రామికేతర వర్గాలతో, ముఖ్యంగా ధనిక రైతాంగం, జాతీయ బూర్జువా వర్గాలతో, ఐక్యసంఘటన కట్టడం అనివార్యంగా ఆ శ్రామికేతరవర్గాల అవసరాలకు శ్రామికవర్గాన్ని లోబరచడానికి దారి తీస్తుంది. అందుకే అట్లాంటి ఐక్యసంఘటన మీద ఆధారపడ్డ విప్లవోద్యమాలన్నీ గూడ ఒకనాడుకాకుంటే ఒకనాడు వైఫల్యాన్ని పొందుతాయి. ట్రాట్స్కీయిజం ఇది వరకు చైనావిప్లవం మావోమరణానంతరం ఎదుర్కొంటున్న సమస్యలను ఈ రకం గానే వ్యాఖ్యానించింది (ఉదాహరణకు నిగెల్ హారిస్ చైనామీద రాసినపుస్తకం). పేవియర్ తెలంగాణా పోరాటాన్నిగురించి రాసిందీ ఈ దృక్పథంతోనే. దానికికావలసిన భూమికగా, దేశ్‌ముఖ్‌లకూ ధనికరైతాంగానికీ భూమికోసం పెట్టుబడికోసం బలమయిన పెట్టుబడిదారీ వైరుధ్యం ఏర్పడ్డట్టు ఏరకంగా చిత్రించాడో ముందుచూసాం. ఆ వైరుధ్యంవల్ల పోరాటానికి సిద్ధమయిన ధనికరైతాంగానికి పోరాడడానికి అవసర మయిన పేదరైతాంగపు మద్దతును కమ్యూనిస్టుపార్టీ సంపాదించిపెట్టింది. స్టాలిన్ మావోలు రూపొందించిన ఐక్యసంఘటన రాజకీయాలను ఆశ్రయించి ధనికరైతాం గాన్ని పేదరైతాంగంతో కలుపుకొచ్చి పేదరైతాంగాన్ని ధనికరైతాంగం అవసరాలకు లోబరిచి, చివరికి యూనియన్ సేనల ప్రవేశంతరువాత ధనికరైతాంగం అవసరాలను కాంగ్రెస్‌పార్టీ తీర్చగలదుకాబట్టి ఆ వర్గానికి పోరాటంపట్ల విముఖత ఏర్పడగా, పార్టీ పోరాటానికి స్వస్తిచెప్పింది. ఇది భారత కమ్యూనిస్టుపార్టీకో లేక తెలంగాణాకో పరి మితమయిన వైపరీత్యమనుకోవద్దు. ఇది 'ఐక్యసంఘటన' రాజకీయాల అనివార్య పర్యవసానం. ఈ వైపరీత్యం ఎందుకు అనివార్యమో ట్రాట్స్కీయిజం ఎక్కడా వివరించలేదుగాని, పేవియర్ చూపించే ఒకకారణం, పార్టీనాయకులు ధనికరైతాంగం నుండి రావడం. మరి చైనా వియత్నాం లావోస్ కంపూచియా జింబాబ్వే తదితర విప్లవాలు 'ఐక్యసంఘటన' రాజకీయాలనే అనుసరించాయిగదా, వాటి నాయకులుగూడ చాలామంది ధనికరైతాంగంనుండో పెటీబూర్జువా వర్గంనుండో వచ్చారుగదా అంటే ట్రాట్స్కీయిజం ఆ విప్లవాలను గుర్తించదు, ఆ నాయకులను అసలు మార్క్సిస్టు లుగా అంగీకరించదు.

అసలు విషయం చాలా సంక్లిష్టమయినది. 'ఐక్యసంఘటన' అనగానే అందులో అంతర్గతంగా వైరుధ్యాలుంటాయి. ఆవైరుధ్యాలు పార్టీలోనే ప్రతిఫలించడం గూడ సహజం. పార్టీలోనే పేదరైతాంగం పక్షం తీసుకునేవారు, ధనిక రైతాంగం పక్షం తీసుకునేవారు, హైదరాబాద్ యూనియన్‌లో విలీనంకాగానే ఉద్యమలక్ష్యం నెర

నెరవేరిందనుకునేవారు, వ్యావసాయిక విప్లవంతోనే ఆ లక్ష్యం నెరవేరగలదనుకునేవారు, ఉండడం సహజం. దీనికి ఆయావ్యక్తుల సామాజిక పూర్వరంగం ఎంతవరకు కారణమన్నది యాంత్రికంగా నిర్ధారణ చేయాల్సిన విషయంకాదు. సామాజిక పూర్వరంగానికీ రాజకీయాలకూ సంబంధం వుంటుందిగానీ ఆ సంబంధంలో ఏరకమయిన అనివార్యతాలేదు. ఉందనుకోవడం భౌతికవాదం కాదు.

ఈ సంక్లిష్టత ఉద్యమక్రమంలో బాగా కనబడుతుంది. మొదట్లో వెట్టి, దండుగలు, మొదలయిన సామాజికపీడనా రూపాలకు వ్యతిరేకంగా మొదలయిన ఉద్యమం 1946 తరువాత భూమి ఆక్రమణకు దారితీసింది. కౌలుదార్లు కౌలుభూములను స్వంతం చేసుకోవడం ద్వారా 8 లక్షల ఎకరాలను భూస్వాముల నుండి గుంజుకున్నారు. భూస్వాములు రైతుల నుండి అక్రమంగా చేజిక్కించుకున్న భూమిని రైతులు తిరిగి ఆక్రమించుకోవడం మొదలుపెట్టారు. తరువాతి కాలంలో కమతాల పరిమాణంపై పరిమితులు (land - ceilings) నియమించి మిగులుభూమిని రైతులకు పంచడం మొదలుపెట్టారు. ఈ విధంగా స్వాధీనపరచుకున్న భూమి మరొక రెండులక్షల ఎకరాలు.

ఆ పరిమితిగూడ స్థిరంగాలేదు. మొదట్లో, నిజాం వ్యతిరేక పోరాటంలో కలిసి రాగల పెత్తందార్లను దూరంచేసుకోగూడదనే ఉద్దేశ్యంతో పరిమితి 20 ఎకరాలు తరి, 200 ఎకరాలు ఖుష్కి (మెట్ట) వుండేది. 10 ఎకరాలు ఖుష్కి 1 ఎకరం తరిపొలానికి సమానమన్న అంచనావల్ల. దీనిఅర్థం 40 ఎకరాల తరిపొలాన్ని గరిష్టపరిమితిగా నియమించారని. ఉద్యమక్రమంలో ఇది తగ్గి కొన్ని ప్రాంతాలలో 10 ఎకరాలు తరి, 100 ఎకరాలు ఖుష్కికి దిగింది. ముఖ్యంగా, అప్పటి నల్గొండజిల్లాలో (అంటే ఇప్పటి నల్గొండే కాకుండ, ఇప్పటి వరంగల్‌లోని జనగామ, చేర్యాల, కొడకండ్ల ప్రాంతాలు ఈ ప్రాతిపదికను విస్తృతంగా అమలుచేయడమేకాక, పేద రైతాంగం బలంగా ముందుకొచ్చిన చోట దాన్ని 5 ఎకరాలు తరి, 50 ఎకరాలు ఖుష్కికి తగ్గించడం జరిగింది (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన గరిష్ట పరిమితి - 14 ఎకరాలు తరి - కంటె ఇది 30 శాతం తక్కువ). ఇవన్నీ పేవియర్ కాదనడుగానీ, కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన 'ఐక్యసంఘటన' రాజకీయాలు ఉద్యమానికి ధనిక రైతాంగ స్వభావాన్ని అనివార్యంగా ఒకపక్క ఇస్తుండగా, నల్గొండలో మాత్రం దానికి తట్టుకొని పేదరైతాంగం పక్షంవహించిన నాయకత్వం వచ్చిందంటాడు. కాని వాస్తవానికి అప్పటిపార్టీ డాక్యుమెంట్లనుబట్టిచూస్తే పార్టీలోనూ ఆంధ్ర మహాసభలోనూ భూమిపంపిణీ గురించి విభేదాలున్నట్టు, అన్ని ప్రాంతాలలోను కొందరు పేదరైతుపక్షం, కొందరు ధనిక రైతుపక్షం, వహించినట్టు, కొందరు 'విలీన'వాదులు, కొందరు విముక్తివాదులు ఉన్నట్టు, తెలుస్తుంది. ఇందులో ఆరుట్ల

రామచంద్రారెడ్డి వంటి ధనికరైతుపక్షం వహించిన విలీనవాద నల్గొండ నాయకులూ ఉన్నారు. భూమిపంపిణీపట్ల చాలా అలసత్వం ప్రదర్శించిన ఖమ్మం వంటి ప్రాంతాలలో యూనియన్ సేనలను తీవ్రంగా ప్రతిఘటించిన వాళ్లూ ఉన్నారు.

కాకుండా ఐక్యసంఘటన నిలవటంకోసం సహజంగానే ధనికరైతాంగానికి కొన్నిరాయితీలు ఇవ్వవలసి ఉంటుంది. ఐక్యసంఘటన వ్యూహరీత్యా, సిద్ధాంతరీత్యా, తప్పంటే వేరుగానీ, కాదంటే సమస్యస్వరూపమే మారుతుంది. చైనా విప్లవపోరాటంలో గూడ మనకు అన్నిదశలలోనూ ఈ సమస్యకనబడుతుంది. ప్రతిదశలోనూ పార్టీ ఐక్యసంఘటనను దృష్టిలోవుంచుకొని ధనిక, మధ్యతరగతి, రైతాంగానికి రాయితీలు ఇవ్వడం, మళ్ళీ క్రిందినుండి పేదరైతాంగం ఒత్తిడివల్ల పథకాన్ని విప్లవీకరించడం, కనబడుతుంది. విప్లవంతరువాత, నూతన ప్రజాస్వామిక దశనుండి సోషలిస్టుదశకు పరిణామంచెందే క్రమంలోగూడ, ధనిక, మధ్యతరగతి, రైతులవిరసనను దృష్టిలో వుంచుకొని వ్యావసాయిక సమిష్టీకరణను ఒక్కొక్కఅడుగే అతిజాగ్రత్తగా పార్టీ ముందుకు నడిపిస్తూండగా పేదరైతాంగం ఒకవెల్లువగా ముందుకువచ్చి వ్యావసాయిక సమిష్టులను తామేఏర్పరచినతీరు, ఆ తరువాత పార్టీ ఆ ఏర్పాటుకు తానే నాయకత్వం వహించి ముందుకు తీసుకుపోయినతీరు, చైనా విప్లవచరిత్ర ఎరిగినవాళ్ళకు పరిచితమే. From the masses to the masses అనండి, ఐక్యసంఘటనలో అంతర్గతంగా unity and struggle అనండి, మావోఆలోచనతో పరిచయమున్నవాళ్ళకు ఈ క్రమంలో వింతేమీలేదు.

చైనావిప్లవంతో పోల్చడంలోగల ఉద్దేశ్యం, తెలంగాణా పోరాటానికి చైనా విప్లవపోరాటానికున్న స్పష్టత వుండిందని బుకాయించడంకాదు, విషయంలోని సంక్లిష్టతను వివరించడం మాత్రమే. నిజానికి చైనా విప్లవపోరాటానికున్న స్పష్టమయిన లక్ష్యం లేకపోవడమేకాదు, తెలంగాణాలో ఐక్యసంఘటన ఆచరణలోగూడ ఎన్నో లోపాలు కనబడతాయి. చాలాసందర్భాలలో పార్టీ తీసుకోగలిగినంతగా పేదరైతాంగం పక్షం తీసుకోలేకపోయిందని అప్పటిపార్టీ డాక్యుమెంట్లు తెలుపుతాయి. పైనచూపినట్టు, వరంగల్-నల్గొండ ప్రాంతాలలో 10 ఎకరాలుతరి, 100 ఎకరాలు ఖుష్కి, అన్న పరిమితిని అమలుచేసారు. జనగామలాంటిచోట్ల దాన్ని 5,50 ఎకరాలకుగూడ తగ్గించారు. 1950 నాటికి సారవంతమయిన ప్రాంతాలలో పరిమితిని 2 ఎకరాలుతరి 20 ఎకరాలు ఖుష్కికి తగ్గించాలని (అంటే మొట్టమొదటి పరిమితిలో 10వ వంతు) ప్రతిపాదించడం జరిగింది. అయితే అమలుజరిపేలోపల పోరాటం విరమించబడింది.

కాని ఇతరప్రాంతాలలో పార్టీనిర్ణయాలను ఉల్లంఘించి పరిమితికంటే ఎక్కువ భూమిని ఉండనిచ్చారు, ఖమ్మంతాలూకాలోను, మధిరతాలూకాలోను మధిరఫిర్కాలోను,

అసలు భూమిపంపకమే జరగలేదని 1949 నాటి ఒకపార్టీ డాక్యుమెంటు తెలుపుతుంది. భూమిపంపకం జరిగినచోట్లగూడ కొన్ని సందర్భాలలో పేదరైతులకుకాక, ఉద్యమంలో అస్తులు కోల్పోయారన్న మిషమీద ధనికరైతులకు, మధ్యతరగతి రైతులకు, ఇవ్వడంజరిగింది. అంతేకాకుండ వ్యవసాయకూలీల కూలిపెంపుదల ధనిక, మధ్యతరగతి, రైతులను దెబ్బతీసే అవకాశంవుందికాబట్టి, కొన్నిచోట్ల కూలిసమస్యలు తీసుకోకనేపోవడం జరిగింది. పార్టీ నిర్ణయంప్రకారం జీతగాళ్ళజీతం నెలకు 60 శేర్ల ధాన్యంనుండి 90కి పెంచాల్సివుండిందిగాని కొన్నిచోట్ల మాత్రమే అది అమలయింది. ఈ అలసత్వంలోనూ మళ్లీ అసమానత కనిపిస్తుంది. భూమిపంపకం అసలేజరగని ఖమ్మంతాలూకాలో జీతగాళ్ళ జీతంమాత్రం 120 శేర్ల జొన్నలకు పెంచబడిందని పైన పేర్కొన్న డాక్యుమెంట్ అంటుంది.

అదే సమయంలో కొన్ని విషయాలలో పార్టీ ప్రజలకంటేగూడ 'అతివాదాన్ని' ప్రదర్శించింది. అప్పులను పూర్తిగా రద్దుచేస్తే మళ్ళీ అప్పుదొరకదని రైతాంగం భయపడిందిగాని, పార్టీమాత్రం అనాలోచితంగా అప్పులను పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్‌చేసింది ఇటువంటి మరొక ఉదాహరణ, భూముల ఆక్రమణకు సంబంధించినది. ధనికరైతులూ భూస్వాములూ మాత్రమే కాదు, మధ్యతరగతి రైతులయినాసరే పేదరైతులకు అప్పులిచ్చి అప్పుకుమారుగా వాళ్ళ భూమిని చేజిక్కించుకొనివుంటే ఆ భూమిలో కొంతభాగాన్నయినా సరే తిరిగి ఆ పేదరైతుకు ఇచ్చేయాలని రాష్ట్రకమిటీ నిర్ణయం, ఆచరణలో దీనివల్లపేద, మధ్యతరగతి, రైతులమధ్య స్పర్థలు వస్తున్నాయని గుర్తించిన తరువాతే, ఆరకంగా నష్టపోయిన పేదరైతులకు భూస్వాముల భూములుపంచి ఇవ్వాలేగాని మధ్యతరగతి రైతునుండి తీసుకోగూడదనీ, ఏమయినా సరే అటువంటి ప్రతికేసునూ నిర్దిష్టంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలేగాని సార్వత్రికమయినా సూత్రాలను ఏర్పరచుకోగూడదనీ, అనుకోవడం జరిగింది.

నిజానికి ఆనాటిపార్టీ ఆచరణలోనూ సైద్ధాంతిక అవగాహనలోను ధనిక రైతాంగ పక్షపాతం ఎంత కనబడుతుందో అగమ్యగోచరత, ఔత్సాహికత, అంతకనబడతాయి. 1950 లో రాసిన ఒక సర్క్యులర్ ఆత్మవిమర్శ చేసుకునే క్రమంలో ఈ రకంగా అంటుంది: "గ్రామం వర్గనిర్మాణాన్ని గురించి ఎక్కడాగూడ సమాచారం సేకరించడం జరగలేదు. అంటే ఎవరు భూస్వామి. ఎంతమాత్రం భూమివుంటే రైతును భూస్వామి అనవచ్చు. అనే విషయాల గురించి సమాచారం సేకరించలేదు. ఈ విశ్లేషణ లేకపోవడం వలన సరయిన వర్గదృక్పథం అలవర్చుకోలేకపోయాము. 10 ఎకరాలు తరి, 100 ఎకరాలు కుష్కి, కంటె ఎక్కువ భూమి ఉన్నవాళ్లే భూస్వామ్య వర్గానికి చెందుతారని అంచనా వేసుకున్నాము. దీనివల్ల భూస్వామ్యాన్ని పట్టుబెట్ట

లేకపోయాము." అంతకంటే తక్కువ భూమిఉన్న ఫ్యూడల్ దోపిడీ రూపాలను అనుసరించేవాళ్ళు భూస్వాములే అవుతారన్న అవగాహన ఇక్కడ లోపించింది. దాని వల్ల "వ్యవసాయ కూలీలకూ, పేదరైతులకూ, కావలసినంత భూమి చిక్కలేదు. ఈ విప్లవ ప్రజానీకంలో చాలా అసంతృప్తి చెలరేగింది ఈ భూస్వాముల దగ్గర అంత భూమి ఎందుకు మిగల్చాలి? వాళ్ళకంటే మా కుటుంబాలు పెద్దవి కదా, మరిమేమెట్లా బ్రతకాలి? అని వాళ్ళు ప్రశ్నించడం మొదలుపెట్టారు" అని సర్క్యులర్ అంటుంది (స్వేచ్ఛానువాదం నాది)

విముక్తమయిన గ్రామాలలో పరిపాలనా నిర్వహణకోసం గ్రామకమిటీలను వేయడంజరిగింది. ఈ కమిటీలలో ఐక్యసంఘటనలో భాగమయిన ధనికరైతాంగ ప్రతినిధులు ఇద్దరు, పేదరైతుల, వ్యవసాయకూలీల, ఇతర శ్రామికుల ప్రతినిధులు ముగ్గురు, ఉండేవారు, అయితే ఆ ఇద్దరు ధనికరైతులను ఎంచుకోవడానికి ఉపయోగించిన ప్రమాణం, ఆ వ్యక్తులకు 6 ఎకరాలనుండి 10 ఎకరాలవరకు తరి, 30 నుండి 100 ఎకరాలవరకు కుష్కి, ఉండడం (10 ఎకరాల కుష్కిని 1 ఎకరం తరికి సమానంగా పరిగణించారని గుర్తించుకుంటే, 6 ఎకరాలు తరి పొలం పైనవున్నవాళ్ళను ధనిక రైతులుగా నిర్ణయించడం జరిగిందని తెలుస్తుంది. దీన్నిబట్టిచూస్తే పార్టీకి 'ధనిక రైతాంగ' స్వభావం వుండేదన్న ఆరోపణ చాలా అసంతృప్తికరమనిపించక తప్పదు.)

అయితే ఇట్లాకేవలం భూమిపరిమాణాన్నిబట్టి వీళ్ళను ధనికరైతులని నిర్ణయించుకుని గ్రామకమిటీలో వేసుకోవడం వలన వాస్తవానికి చాలాచోట్ల గ్రామకమిటీలలో ఇద్దరు భూస్వాములను వేసుకోవడం జరిగిందని పైనఉటంకించిన సర్క్యులర్ అంటుంది. ఇట్లాజరిగినచోట్ల తమనిర్ణయాలను అనుసరించి భూమిపంపకం జరగ లేదని గుర్తిస్తుంది. "ప్రజలు ముందుకు రావడంలేదు"అన్న మిషమీద పంపకం ఆపడం జరిగేదట, జరిపినా, మంచిభూమిని భూస్వాములకే వుండనిచ్చి పనికిరాని భూమినే పంచేవారట, భూస్వాముల మిగులుభూమినిలాక్కొని పంచకుండ ఈ గ్రామ కమిటీలు పేదరైతులమధ్య వచ్చినతగువులను పరిష్కరించడం, ఒకపేదరైతునుండి అరఎకరం భూమితీసి ఇంకొకపేదరైతుకు ఇప్పించడం, మొదలయిన కార్యక్రమాలతో పొద్దుపుచ్చేవట.

ఇక్కడసమస్య, గ్రామకమిటీలలోచేరిన భూస్వాములూ ధనికరైతులూ ఇట్లా ఎందుకు ప్రవర్తించారన్నదికాదు. అటువంటిప్రవర్తన వాళ్ళకుసహజం, పార్టీ ఆ గ్రామకమిటీల ఆచరణపై నిఘాఎందుకు ఉంచలేక పోయింది, అసలు గ్రామకమిటీల నిర్మాణం ఏ వర్గాలకు దోహదంచేసేటట్లుందో ఎందుకు గుర్తించలేక పోయింది, అన్నది సమస్య.

ట్రాట్స్కీయిస్టు 'ధనిక రైతాంగ' వాదాన్ని పక్కకునెట్టినా, బాధ్యతాయుతఅయిన చాలామంది పరిశీలకులు, అప్పటిపార్టీ నాయకులు అత్యధికంగా ధనిక రైతాంగం నుండి రావడం దీనికి కారణమని వాదించడం జరుగుతోంది. ఐక్యసంఘటన రాజకీయాలు అనివార్యంగా ఉద్యమానికి ధనికరైతాంగ స్వభావాన్ని ఇస్తాయనే 'ధనిక రైతాంగ' వాదానికీ ఈ వాదానికీ చాలాతేడావుందని వివరించనక్కరలేదు. అయినా ఈ వాదనగూడ విశ్వసనీయంగాలేదు. వ్యవసాయిక విప్లవపోరాటం తాత్కాలిక తిరుగుబాటుగాకాక దీర్ఘకాలిక లక్ష్యంతోను, చరిత్రాత్మక గమ్యంతోను, నడవాలంటే దానికి నాయకత్వం వహించేవారికి కొంత ప్రపంచజ్ఞానం, చరిత్రతో పరిచయం అవసరం. భూస్వామ్యసమాజంలో భూస్వాములకూ ధనికరైతులకూ మాత్రమే అవి ఉంటాయి. అందుకే అటువంటి పోరాటాలకు నాయకత్వం వహించేవారు ఎక్కువగా ఈ వర్గాలనుండేవస్తారు. దీనికి తెలంగాణాయేకాదు, చైనా వియత్నాంలుగూడ మినహాయింపుకాదు.

అంతే కాకుండ పార్టీ ప్రదర్శించిన అగమ్యగోచరత తెలంగాణకు పరిమితమయింది కాదు. భారతకమ్యూనిస్టుపార్టీ ఆదినుండి గూడ ఈ గుణం ప్రదర్శించింది. నిజానికి భారత చైనా కమ్యూనిస్టుపార్టీలను పోల్చిచూస్తే చాలా ఆసక్తికరమయిన పోలికలూ తేడాలూ కనబడతాయి. రెండూగూడ 1920ల తొలి సంవత్సరాలలో పుట్టాయి. రెండూగూడ 192[illegible] లో చరిత్రకెక్కాయి (మీరట్ కుట్రకేసు, షాంఘై తిరుగుబాటు). 1935 తరువాత జరిగిన దీర్ఘకాలికమయిన ఫాసిస్టువ్యతిరేక పోరాటంలో రెండూగూడ ఐక్యసంఘటన రాజకీయాలను చేపట్టాయి (ఇక్కడ కాంగ్రెస్‌తో, అక్కడ చియాంగ్ కైషక్‌తో). అయినా 1948 చివరి నాటికి చైనా కమ్యూనిస్టుపార్టీ విప్లవానికి ఒక్కడుగు దూరంలో మాత్రమేవుంది, కాని భారత కమ్యూనిస్టుపార్టీ తాను నాయకత్వం వహించిన పోరాటాలలో అత్యంత మహత్తరమయినదయిన తెలంగాణా రైతాంగ పోరాటాన్ని విరమించుకోవడానికి సిద్ధమవుతోంది. అంతేకాదు, ఐక్య సంఘటనకు సంబంధించి అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఇచ్చిన స్థూలమయిన సూచనలను చైనా కమ్యూనిస్టుపార్టీ సృజనాత్మకంగా స్థానిక పరిస్థితులకు అన్వయించగా సిపిఐ మాత్రం వాటిని వర్గసంకర రాజకీయాలకు దిగజార్చిందని తరువాతి కాలంలో అప్పటి కార్యకర్తలే చాలా మంది అంగీకరిస్తున్నారు. 1926లో మావోహునాన్ రిపోర్టుతో చైనా విప్లవ లక్ష్యానికీ వ్యూహానికీ బీజం ఏర్పడింది. 1948 వరకు భారత విప్లవానికి రాజ్యాధికార లక్ష్యంగానీ వ్యూహంగానీ లేవు. ఆ సంవత్సరంలో ముందుకొచ్చాయి, రెండు పరస్పర వ్యతిరేకమయిన ప్రతిపాదనలు (రణదివె పంథా, 'ఆంధ్ర' పంథా). మూడు సంవత్సరాలలోపుగా రెండింటికీ గోరీకట్టారు. మళ్ళీ నక్సల్బరీ,

తెలంగాణ విమోచనోద్యమ స్మృతులు, వివరణలు :

ప్రజల చరిత్ర - వీరుల జ్ఞాపకాలు

కొమరయ్య

మన చరిత్రలు చరిత్రలేనా ?

1

చరిత్రరచన ప్రధానంగా రెండురకాలుగా జరుగుతుంది. అసంకల్పితంగా, అన్‌కాన్షియస్‌గా రచించబడే చరిత్రగానూ, ఉద్దేశ్యపూర్వకంగా, ఆలోచనాయుతంగా, కాన్షియస్‌గా రాయబడే చరిత్రగానూ చరిత్రను విడదీయొచ్చును.

ఆదిమ మానవునినుంచి ఇవ్వాళ్టివరకూ ప్రజలు చరిత్రను నిర్మిస్తూవస్తున్నారు. తాము నిర్మిస్తూవచ్చిన ఈ చరిత్రను రికార్డ్‌చేయాలని వాళ్ళెన్నడూ కాన్షియస్‌గా గుర్తించినట్టు తోచదు. కాని చరిత్ర నిర్మాణ క్రమంతోపాటుగానే వాళ్ళు ఈ చరిత్రను రికార్డ్ చేయడానికుపక్రమిస్తారు. చరిత్రనిర్మాణం ఎంత ఎమోషనల్‌గా ఉంటుందో ఈ చరిత్రకూడా అంత ఎమోషనల్‌గా ఉంటుంది. అందువల్లనే ఈరకమైన చరిత్రలు ముఖ్యంగా కళారూపాల్లో, అంతకంటె ముఖ్యంగా మౌఖిక కళారూపాల్లో తయారవుతాయి. ఈ రకమైన చరిత్రరచన ఆదిమకాలంనుంచి ఇప్పటిదాకా అవిచ్ఛిన్నంగా సాగుతోనేవస్తోంది. మధ్య మధ్య ఇది లిఖితరూపంకూడా ధరిస్తోంది. సాంఘిక చరిత్రరచనలకు ఇవే అసలైన మూలాధారాలని, ఈ ముడిసరుకులను సాంఘిక చరిత్ర రచనకుపయోగించుకోవాలని సురవరం ప్రతాపరెడ్డిగారుకూడా గుర్తించిఉన్నారు.

వచ్చేదాకా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక స్పష్టమయిన లక్ష్యం, దానికి అనుగుణ్యమయిన వ్యూహం, లేవు. ఇప్పటికీ గూడ రెండు రివిజనిస్టు పార్టీలకూ ఉన్న సకల అవలక్షణాలలో ఒకటి, తమ గమ్యం ఏమిటో తెలియకపోవడం. రాజ్యాధికార లక్ష్యం, దాన్ని సాధించడానికి అవసరమయిన వ్యూహం, లేకుండ దాదాపు 50 సంవత్సరాలు పనిచేసిన ఘనత ఒక్క భారత కమ్యూనిస్టు ఉద్యమానికే దక్కుతుందనుకుంటాను.

ఇవ్వాళ మనం కారణాలు వెతకాల్సింది ఈ ఘనతకేగాని, దానినుండి తెలంగాణా పోరాట విరమణను వేరుచేసి దానికిగల కారణాలను విడిగా అన్వేషించడం అర్థరహితమయినపని. అప్పుడు 'ధనిక రైతాంగ' వాదాలు ఎంత అసంతృప్తికరమయినవో అర్థమవుతుంది. అరుట్ల రామచంద్రారెడ్డిని భూస్వామో ధనికరైతో అనవచ్చు, కాని రణదివేనీ, డాంగేనీ, పిసిజోషిని ఏమనాలి? పెటీబూర్జువాలు అనేటట్లయితే అదో ఇదో కానివారు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులలో ఎంతమంది?